పోలింగ్ గడువు సమీపిస్తుండడంతో శేరిలింగంపల్లి నియోజక వర్గంలో ప్రధాన పార్టీల అభ్యర్థులు ప్రచారం ముమ్మరం చేశారు. బస్తీలు, కాలనీల్లో ఆత్మీయ సమావేశాలను సైతం నిర్వహిస్తున్నారు. తమ పార్టీల మేనిఫెస్టోలను ప్రజల్లోకి తీసుకెళ్తూ మద్దతు కోరుతున్నారు. మీకే ఎందుకు ఓటు వేయాలని సాక్షి ప్రశ్నించగా.. బీఆర్ఎస్ అభ్యర్థి అరెకపూడి గాంధీ, కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్, బీజేపీ అభ్యర్థి రవికుమార్‌లు మాట్లాడుతూ ప్రజా సేవ, సమస్యల పరిష్కారాలు, అభివృద్ధి, తమ పార్టీ అమలు చేయబోయే సంక్షేమ పథకాలను చూసి ఓటు వేయాలని వారు స్పష్టం చేస్తున్నారు.

శేరిలింగంపల్లిలో కాషాయ జెండా ఎగురవేస్తాం

బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్



గచ్చిబౌలి: శేరిలింగంపల్లిలో కాషాయజెండాను ఎగురవేయడమే లక్ష్యంగా పెట్టుకొని ముందుకు సాగుతున్నామని బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్ స్పష్టం చేశారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. ప్రజల కోసం పనిచేస్తూ వారికి నిరంతరం అందుబాటులో ఉంటూ పనిచేయాలన్నదే తన లక్ష్యమన్నారు. మూడేళ్లుగా ప్రతిపక్షపార్టీలో ఉంటూ అధికార పక్షంపై పోరాడామన్నారు. 100కు పైగా కార్యక్రమాలను చేపట్టి ఎప్పుడూ ప్రజల్లో ఉన్నాం. భారీ మెజార్టీతో గెలుస్తామనే నమ్మకం ఏర్పడిందన్నారు.

సాక్షి: మీ విజయావకాశాలపై ?

రవికుమార్ యాదవ్: ప్రధాని నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, వి.ధానాలు, పనిచేస్తామనే నమ్మకం ప్రజల్లో ఉండడం. నా తండ్రి భిక్షపతియాదవ్ శేరిలింగంపల్లి తొలి ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్‌గా చేసిన అభివృద్ధిని ప్రజలు గుర్తు పెట్టుకున్నారు. వారి ఆదరణ చూస్తుంటే భారీ మెజార్టీతో గెలుస్తాం అనే నమ్మకం కలిగింది. గత కొన్నేళ్లుగా మా ట్రస్ట్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలతో ప్రజలకు మరింత దగ్గరయ్యాం.

అధికార పార్టీ అభ్యర్థిని ఎలా ఎదుర్కొంటారు?

◆ రాష్ట్రంలో అధికారపార్టీపై వ్యతిరేకత చాలా తీవ్రంగా ఉంది. అతి పెద్ద నియోజకవర్గం కావడంతో ఇక్కడ మరింత ఎక్కువగా ఉంది. 110 రోజులుగా అన్ని ప్రాంతాలలో 100కు పైగా కార్యక్రమాలతో పర్యటిస్తూ ప్రజల సాధకబాధలు తెలుసుకున్నాం.

శేరిలింగంపల్లి అభివృద్ధికి ఎలాంటి ప్రణాళికలు రూపొందించారు ?

◆ శేరిలింగంపల్లిలో ప్రజాసమస్యలను చాలా వరకు పట్టించుకోలేదు. మౌలిక వసతులు పూర్తి స్థాయిలో కల్పించలేదు. ప్రతి సమస్య పరిష్కారానికి తగిన ప్రణాళిక రూపొందించాం. ప్రతి చోట స్వయంగా పరిశీలించాం. అన్ని ప్రాంతాలపై అవగాహన ఉంది. ప్రణాళికాబద్ధంగా శేరిలింగంపల్లిని అభివృద్ధి చేసి నగరంలోనే ఆదర్శ నియోజకవర్గంగా మార్చడమే లక్ష్యంగా పనిచేస్తాం

ప్రజలకు ఇస్తున్న హామీలు.. స్పందన ?

◆ శేరిలింగంపల్లిలో సమస్యలు చాలా ఉన్నాయి. డ్రైనేజీ, తాగునీటి సమస్య, వీధిదీపాలు, రోడ్లు వంటి సమస్యలున్నాయి. వాటిని పరిష్కరిస్తాం. ప్రజల్లో కూడా డబుల్ ఇంజన్ సర్కార్ వస్తేనే అభివృద్ధి సాధ్యమనే ఫీలింగ్ ఉంది. బీజేపీకి మంచి స్పందన వస్తోంది. ప్రతి ఇంటిని, ప్రతి ఓటరును కలిశాం. బీజేపీ చేస్తున్నవి, చేయాలనుకున్నవి వివరిస్తున్నాం.

మోడీ నాయకత్వంలో దేశాభివృద్ధి

బీజేపీ శేరిలింగంపల్లి అభ్యర్థి రవికుమార్ యాదవ్



లక్ష్మీవిహార్ ఫేజ్-2 కాలనీవాసులతో మాట్లాడుతున్న శేరిలింగంపల్లి అభ్యర్థి ఎం.రవికుమార్‌యాదవ్

శేరిలింగంపల్లి: ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని పార్టీ శేరిలింగంపల్లి అభ్యర్థి ఎం.రవికుమార్ యాదవ్ తెలిపారు. శనివారం శేరిలింగంపల్లి నల్లగండ్లలోని లక్ష్మీవిహార్ ఫేజ్-2 వాసులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడటం ఖాయమన్నారు. రాష్ట్రాన్ని కూడా అదే రీతిన అభివృద్ధి చేస్తుందన్నారు. బీజేపీకి ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు.

హుడా కాలనీలో కార్పొరేటర్ ప్రచారం

గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని నల్లగండ్ల హుడా కాలనీలోని అపార్టుమెంట్లలో కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా గంగాధర్‌రెడ్డి మాట్లాడుతూ రవికుమార్‌కు ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

టెలికామ్‌నగర్‌లో..

రాయదుర్గం: గచ్చిబౌలి డివిజన్ టెలికామ్‌నగర్‌లో శనివారం బీజేపీ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించింది. కరపత్రాలను అందించి కమలం పువ్వుగుర్తుకు ఓటువేయాలని కోరారు. ప్రజల నుంచి మంచి స్పందన వస్తోందన్నారు. పార్టీ జిల్లా నాయకులు డి రవీందర్‌రెడ్డి, మురళి, వెంకటేష్, డి నరేందర్‌రెడ్డి, దినేష్‌యాదవ్, రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరిస్తా..

ఆల్విన్‌కాలనీ: వివేకానందనగర్ డివిజన్ రిలయన్స్ ఎమ్‌సిఆర్ ఆర్కేడ్ కమ్యూనిటి అసోసియేషన్ సమావేశంలో బీజేపీ అభ్యర్థి రవికుమార్‌యాదవ్ పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గెలిచిన వెంటనే సమస్యలు పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. బీజేపీకి ఓటు వేసి మెజార్టీతో గెలిపించాలని కోరారు.

తులసీవనం గేటెడ్ కమ్యూనిటీలో..

భాగ్యనగర్‌కాలనీ: ఆల్విన్‌కాలనీ డివిజన్ తులసీవనం గేటెడ్ కమ్యూనిటీ అసోసియేషన్ సమావేశంలో రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. వారికి అండగా ఉంటానని తెలిపారు. ఎన్నికల్లో కమలం పువ్వుకు ఓటు వేయాలని కోరారు.



నల్లగండ్ల హుడా కాలనీలో ప్రచారం చేస్తున్న కార్పొరేటర్ గంగాధర్‌రెడ్డి



టెలికామ్‌నగర్‌లో ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు

ఆనంద తాండవమాడే..



మాదాపూర్: శిల్పారామంలో నిర్వహిస్తున్న సిద్ధేంద్రయోగి ఆరాధనోత్సవాలు రెండవరోజు ఘనంగా నిర్వహించారు. శనివారం డాక్టర్ శ్రీనివాస్ వరప్రసాద్ శిష్యబృందం ప్రదర్శనలు సందర్శకులను అలరించాయి. శివ తాండవం, నాగస్తుతి, అన్నమాచార్య కీర్తన, గరుడగమన, కుండపై నృత్యం, మూషికవాహన, బ్రహ్మమొక్కటే తదితర అంశాలను ప్రదర్శించారు. కార్యక్రమంలో ప్రముఖ కూచిపూడి నాట్యగురువు డాక్టర్ విజయ్‌పాల్ పత్లోత్ కళాకారులకు ప్రశంసా పత్రాలను, జ్ఞాపికలను అందజేశారు.

పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

రాయదుర్గం: పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియా డైరెక్టర్ డాక్టర్ జి రామేశ్వరరావు పేర్కొన్నారు. గచ్చిబౌలిలోని ఇంజనీరింగ్ స్టాఫ్ కాలేజ్ ఆఫ్ ఇండియాలో కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ ఎన్విరాన్‌మెంటల్ సంస్థ, ఎస్కీతో కలిసి ‹క్లైమైట్ ఛేంజ్ ఇంపాక్ట్స్ ఆన్ ఇండియా- పాలసీ చేంజ్ ఎజెండా ఇన్ ఎనర్జీ అండ్ ప్రొడక్షన్› అనే అంశంపై కర్టన్ రైజర్ వర్క్‌షాప్‌ను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణంలో అనేక మార్పులు వస్తున్నాయని, ఇందుకు పర్యావరణం కలుషితం కావడమేనన్నారు. ప్రజలంతా చెట్లు పెంచితే మేలు జరుగుతుందన్నారు. విద్యుత వినియోగాన్ని తగ్గించి సౌర విద్యుత్ వినియోగంపై అందరూ దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణ, వాతావరణంలో వస్తున్న మార్పులతో కలిగే పరిణామాలు భారతదేశంపై చూపించే ప్రభావం వంటి అంశాలపై సీజీఆర్ అధ్యక్షుడు కె లీలా లక్ష్మారెడ్డి, పర్యావరణవేత్త ప్రొఫెసర్ కె పురుషోత్తంరెడ్డి, డాక్టర్ నర్సింహారెడ్డి, యెఎస్ఈపీఏ కన్సల్టెంట్ డాక్టర్ కేశవ్, నిట్ విశ్రాంత ప్రొఫెసర్ డివిరెడ్డి, వాసవి కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎం వసంత లక్ష్మీ ప్రత్యేక ఉపన్యాసం చేశారు.

ఆర్యవైశ్యుల అభివృద్ధికి కృషి

మియాపూర్ : కార్తీకమాసంను పురస్కరించుకుని మియాపూర్‌లోని నరేన్‌గార్డెన్‌లో నియోజకవర్గ ఆర్యవైశ్య సంఘం సభ్యులు గంప సత్యం, శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి నియోజకవర్గ ఆర్యవైశ్యుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సుమారు 2వేల మంది ఆర్యవైశ్య కుటుంబ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సంఘం అరెకపూడి గాంధీకి మద్దతు తెలిపారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి మల్లేష్‌గుప్తా, శ్రీనివాస్, రాజు, ప్రభాకర్, రవి, భాస్కర్, కోటేశ్వర్‌రావు, లక్ష్మీ, అన్నపూర్ణ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

బ్రాహ్మణుల కార్తీక వన సమారాధన

మియాపూర్‌లోని నరేన్ గార్డెన్‌లో శ్రీవేద వ్యాస భాగ్యనగర్ ఆధ్వర్యంలో బ్రాహ్మణుల కార్తీక వన సమారాధన కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా అభిషేకాలు, సామూహిక సత్యనారాయణ వ్రతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ సురభి వాణీదేవి, ఎమ్మెల్యే గాంధీ, ప్రణీత్ సంస్థల అధినేత రామరాజు నరేంద్రలు పాల్గొన్నారు.

విద్యార్థులకు అవగాహన

రాయదుర్గం: దేశంలో అత్యున్నత శాసనం భారత రాజ్యాంగమని మనూ రాజనీతి శాస్త్రం ప్రొ.నాగేశ్వరరావు పేర్కొన్నారు. నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకొని శనివారం గౌలిదొడ్డిలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలుర జూనియర్ కళాశాలలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ ఆధర్యంలో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

మియాపూర్ : గుర్తుతెలియని మృతదేహం లభ్యమైన సంఘటన మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. సీఐ ప్రేమ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మియాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని ప్రశాంత్‌నగర్ కాలనీలో రాఘవేంద్ర పాంచజన్య అపార్ట్‌మెంట్ సమీపంలో మురుగునీటి కాల్వలో ఓ వ్యక్తి పడి ఉన్నాడని అక్కడి స్థానికులు మియాపూర్ పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకుని పరిశీలించగా కాలువలో పడి వ్యక్తి మృతిచెందినట్లు గుర్తించారు. వివరాల కోసం ప్రయత్నించగా ఫలితం లేదు. ఆ వ్యక్తికి 40-45 సంవత్సరాల వయస్సు ఉంటుందని, కుడి చేతిపై ఈ ఐలయ్య అని పచ్చబొట్టు ఉందని తెలిపారు. కేసు నమోదు చేసుకుని మృతదేహాన్ని గాంధీ ఆసుపత్రికి తరలించారు.

6 గ్యారంటీలతో పార్టీ గెలుపు ఖాయం

కాంగ్రెస్ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్



గచ్చిబౌలి: కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో చెప్పిన ఆరు గ్యారంటీలే విజయానికి సోపానమని శేరిలింగంపల్లి కాంగ్రెస్ అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం ఆయన 'సాక్షి'తో మాట్లాడారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరుగుతుందన్నారు. మాజీ కేంద్రమంత్రి మల్లికార్జున్, మాజీ మంత్రి పీజేఆర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చాను. అందరికీ అందుబాటులో ఉంటూ అభివృద్ధియే లక్ష్యంగా పనిచేస్తామన్నారు. ప్రజ ల్లో మంచి స్పందన ఉండడం, సమిష్టిగా ముందుకు సాగుతున్నాం. ప్రజాదరణ చూస్తుంటే విజయంపై మరింత ధీమా ఏర్పడిందన్నారు శేరిలింగంపల్లిని ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేస్తూ ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం.

సాక్షి: ప్రజలకు ఎలాంటి హామీలు ఇస్తున్నారు?

జగదీశ్వర్ గౌడ్: శేరిలింగంపల్లి రాష్ట్రంలో అతిపెద్ద నియోజకవర్గం. ఇక్కడ ఐటీ కారిడార్ ఉంది. ట్రాఫిక్ సమస్య లేకుండా మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తాం.భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తాం. నాణ్యమైన జీవన ప్రమాణాలు పెంపొందించేలా చేస్తాం. అభివృద్ధి విషయమై పూర్తి స్థాయిలో అవగాహన ఉంది.

అధికారపార్టీ అభ్యర్థిని ఎలా ఎదుర్కొంటారు?

◆ చివరి క్షణంలో టికెట్ వచ్చినా పార్టీలో టికెట్ కోసం చివరి వరకు ప్రయత్నం చేసిన వారితో మాట్లాడి వారిని పార్టీ విజయానికి కార్యోన్ముఖులుగా చేయడమే మొదటి విజయంగా భావిస్తున్నాం. ప్రజల్లో కాంగ్రెస్‌కు అవకాశం ఇవ్వాలనే భావన ఉందని, చదువుకున్న వారికి అవకాశం ఇవ్వాలనే భావన చాలా మందిలో ఉంది. అధికార పార్టీ అభ్యర్థిని ఎదుర్కొని విజయం సాధించడం ఖాయం. అందుకు తగిన ప్రణాళిక రూపొందించాం.

అభివృద్ధిపై ఎలాంటి ప్రణాళికతో ముందుకు సాగుతారు?

◆ శేరిలింగంపల్లిని ఆదర్శంగా తీర్చిదిద్దాలన్నదే లక్ష్యం. అందుకోసం తగిన ప్రణాళిక రూపొందించాం. విద్యా, వైద్య రంగాలలో పూర్తి స్థాయి సేవలను ప్రజలకు అందుబా టులోకి తీసుకొస్తాం. మౌలిక వసతులపై ప్రత్యేక దృష్టి పెడతాం. ముఖ్యంగా శ్మశాన వాటికలు, పార్కులు, చెరువులను సుందరీకరించడం, డ్రైనేజీ వ్యవస్థ మరింత మెరుగుపరుస్తాం.

ఇంకా ఎలాంటి అభివృద్ధి చేయాలనుకుంటున్నారు?

◆ ఐటీరంగానికి బీజం వేసిందే రాహుల్‌గాంధీ. ఐటీరంగం అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ ఎంతో కృషి చేసింది. భవిష్యత్‌లో అత్యధిక ప్రాధాన్యతారంగంగా సాగుతుంది. యువతకు విద్యా, ఉద్యోగ అవకాశాలు మెరుగుపరిచేలా చేస్తాం. స్వయం ఉపాధి కల్పించేలా చర్యలు తీసుకుంటాం. రవాణా సౌకర్యం మెరుగుపరుస్తాం, బస్సు, మెట్రో సౌకర్యం మరిన్ని చోట్లకు విస్తరిస్తాం. అవసరమైన చోట్ల రోడ్లు, ఫ్లైఓవర్లు నిర్మాణం చేస్తాం.ప్రధాన సమస్యగా ఉన్న డ్రైనేజీ వ్యవస్థకు శాశ్వత పరిష్కారం చూపుతాం.

కాంగ్రెస్ విజయాన్ని అడ్డుకోలేరు

పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్



హఫీజ్‌పేట్, చందానగర్ డివిజన్‌లలో రోడ్డు షో, బైక్ ర్యాలీ

హఫీజ్‌పేట్ : ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపును అడ్డుకోలేరని శేరిలింగంపల్లి పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్ పేర్కొన్నారు. శనివారం చందానగర్ పీజేఆర్ స్టేడియంలో వాకర్స్ అసోసియేషన్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి కొంత మంది వాకర్స్ చేరారు. వారందరికి జగదీశ్వర్ గౌడ్ పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చేతి గుర్తుకు ఓటు వేయాలన్నారు.

కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్న కూన సత్యంగౌడ్

భాగ్యనగర్‌కాలనీ: హైదర్‌నగర్ డివిజన్‌లో బీఆర్‌యస్ సీనియర్ నాయకుడు కూన సత్యంగౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సమక్షంలో శనివారం కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ కూన సత్యంగౌడ్ రాకతో హైదర్‌నగర్ డివిజన్‌లో కాంగ్రెస్ పార్టీ తిరుగులేని శక్తిగా ఎదగనుందని అన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జగదీశ్వర్‌గౌడ్‌కు భారీ మెజార్టీయే లక్ష్యంగా ముందుకు సాగుతామని కూన సత్యం గౌడ్ తెలిపారు.

రోడ్ షో.. బైక్ ర్యాలీ..

హఫీజ్‌పేట్ : కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వి.జగదీశ్వర్ గౌడ్ ,టీపీసీసీ ప్రధాన కార్యదర్శి జరిపాటి జైపాల్‌తో కలిసి హఫీజ్‌పేట్ డివిజన్‌లో నిర్వహించిన రోడ్ షో, బైక్ ర్యాలీలో పాల్గొన్నారు.ఈ ర్యాలీ వినాయక్‌నగర్, ప్రకాష్‌నగర్, మైత్రినగర్, మదీనాగూడ, రామకృష్ణనగర్, చందానగర్ డివిజన్‌లోని హుడా కేఫ్, శాంతినగర్, మంజీరా రోడ్డు, వైశాలినగర్‌లలో సాగింది. ఈ సందర్భంగా జగదీశ్వర్‌గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ పిలిచి మరి తనకు అవకాశం ఇచ్చిందని పార్టీకి రుణపడి ఉంటానన్నారు.



రేవంత్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన కూన సత్యంగౌడ్





పీజేఆర్ స్టేడియంలో వాకర్స్‌తో మాట్లాడుతున్న అభ్యర్థి వి.జగదీశ్వర్‌గౌడ్

రూ.9 వేల కోట్లతో నియోజకవర్గ అభివృద్ధి

ప్రభుత్వవిప్, ఎమ్మెల్యే, బీఆర్ఎస్ అభ్యర్థి గాంధీ



గచ్చిబౌలి: ఈ తొమ్మిదిన్నరేళ్లలో రూ.9వేల కోట్లతో శేరిలింగంపల్లి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేశామని బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడి గాంధీ స్పష్టం చేశారు. 'సాక్షి'తో మాట్లాడుతూ నియోజకవర్గం ఏర్పడినప్పటి నుంచి ఇప్పటి వరకు ఎన్నడూ జరగని రీతిలో అభివృద్ధి చేశామని, దీనిని చూసి ప్రజలు మరోసారి ఆశీర్వదించాలని కోరుతున్నామన్నారు.

సాక్షి: తొమ్మిదిన్నరేళ్లలో చేసిన అభివృద్ధి ఏమిటి?

గాంధీ: దుర్గంచెరువుపై ఐకానిక్ బ్రిడ్జిగా కేబుల్ బ్రిడ్జి నిర్మాణం నగరానికే మణిహారం. ఫ్లైఓవర్లు, అండర్‌పాస్‌లు, లింకురోడ్లు, ఫుట్‌ఓవర్ బ్రిడ్జిలు, రోడ్ల విస్తరణ, మోడల్ రోడ్లు నిర్మాణంతో ట్రాఫిక్ సమస్య తీరేలా చేశాం. ఇప్పటికే మెట్రో సౌకర్యం కల్పించాం. దీన్ని మరింత విస్తరించేలా చేసి అన్ని చోట్ల నుంచి రాకపోకలు సాగేలా చేస్తాం. ట్రాఫిక్ సమస్యకు పరిష్కారం చూపించాం. రోడ్లు, జంక్షన్ల విస్తరణ చేయాల్సి ఉంది.

తాగునీటి, డ్రైనేజీ సమస్య పరిష్కారానికి ఎలాంటి చర్యలు చేపట్టారు?

◆ తాగునీటి సమస్య తీర్చేందుకు రూ.600 కోట్లతో 18 మంచి నీటి ఓవర్‌హెడ్ ట్యాంకులు, కొత్తగా అంతటా పైప్‌లైన్ నిర్మాణం చేయించాం. డ్రైనేజీ వ్యవస్థ మెరుగుకు యూజీడీ పనులు, నాలాల విస్తరణ, వరదనీటి కాలువలు ఇప్పటికే చాలా చేశాం, మరిన్ని సాగుతున్నాయి. కొత్తగా డివిజన్‌కు కిలోమీటరు చొప్పున డ్రైనేజీ పైప్‌లైన్ పనులు చేపడుతున్నాం.

చేసిన అభివృద్ధి గురించి ?

◆ తొమ్మిది థీమ్ పార్కులు మంజూరు చేయించాం, చాలా నిర్మించాం, ఇంకా కొన్ని సాగుతున్నాయి. ఇతర సాధారణ పార్కులు, పంచతంత పార్కు వంటివి కూడా అందుబాటులోకి తీసుకొచ్చాం. చెరువుల సుందరీకరణలో దుర్గంచెరువు, మల్కంచెరువు నగరంలో ఆదర్శంగా మార్చాం. వాకింగ్, సైక్లింగ్ చేసే ఏర్పాట్లు చేసి ఆహ్లాదపూరిత వాతావరణం కల్పించాం. ఇంకా చాలా చెరువులు సుందరీకరించేందుకు చర్యలు చేపడుతున్నాం.

ప్రజా స్పందన ఎలా ఉంది .. మీ విజయావకాశాలు ?

◆ ప్రజల నుంచి మంచి స్పందన వస్తోంది. చేసింది చెబుతున్నాం. రాబోయే రోజుల్లో చేయబోయేది చెప్పుతున్నాం . మాకు ఈ ఎన్నికలలో బీజేపీ, కాంగ్రెస్ అసలు పోటీయే కాదు.భారీ మెజార్టీతో గెలుస్తాం. మంత్రి కేటీఆర్ పర్యటనతో మరింత మెరుగుపడింది.

మరోసారి ఆశీర్వదించండి



మాతృశ్రీనగర్ కాలనీవాసులతో గాంధీ



అపర్ణ గేటెడ్ కమ్యూనిటీలో..

రాయదుర్గం: అభివృద్ధిని చూసి మరోసారి ఆశీర్వదించండి, భవిష్యత్తులో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని బీఆర్ఎస్ అభ్యర్థి ఆరెకపూడిగాంధీ స్పష్టం చేశారు. నానక్‌రాం గూడ ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ చెంతనే ఉన్న మైహోం విహంగ గేటెడ్ కమ్యూనిటీవాసులతో శనివారం సమావేశమయ్యారు. మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టిసాయిబాబా ,శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్, బీఆర్ఎస్ నాయకులు గణేష్ ముదిరాజ్, సత్యనారాయణ, మోహన్‌గౌడ్, నరేష్, అంజమ్మతోపాటు పలువురు గేటెడ్ కమ్యూనిటీవాసులు పాల్గొన్నారు.

మైనార్టీలతో సమావేశం

రాయదుర్గం మైనార్టీ నాయకులతో గచ్చిబౌలి బీఆర్ఎస్ నాయకులు సమావేశమయ్యారు. మాజీ కార్పొరేటర్ సాయిబాబా, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గణేష్‌ముదిరాజ్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీకి మరోసారి అవకాశం కల్పిస్తే మరింత అభివృద్ధి చేస్తారన్నారు.

బీఆర్ఎస్‌లో చేరిన లియాఖత్

కాంగ్రెస్ పార్టీకి చెందిన లియాకత్ తిరిగి టీఆర్ఎస్ పార్టీలో చేరారు. గచ్చిబౌలి డివిజన్ ఖాజాగూడలోని పార్టీ కార్యాలయంలో బీఆర్ఎస్ కండువాను కప్పుకున్నారు.

లక్ష్మీవిహార్ ఫేజ్-2లో..

శేరిలింగంపల్లి: బంగారు తెలంగాణ నిర్మాణానికి ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు కృషి చేస్తున్నారని, ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థి ఆరికెపూడి గాంధీ కోరారు. శనివారం శేరిలింగంపల్లి లక్ష్మీవిహార్ ఫేజ్-2 కాలనీలో శనివారం నిర్వహించిన ఆత్మీయ సమావేశానికి కార్పొరేటర్ రాగం నాగేందర్‌యాదవ్‌తో కలిసి హాజరయ్యారు.

హఫీజ్‌పేట్ : చందానగర్, వెంకటేశ్వర కాలనీలలో డివిజన్ అధ్యక్షులు రఘునాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో కార్పొరేటర్ మంజుల రఘునాథ్‌రెడ్డి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కారు గుర్తుకు ఓటు వేయాలన్నారు. నాయకులు రాఘవరావు, రఘుపతిరెడ్డి, లక్ష్మీనారాయణ గౌడ్, జనార్ధన్ గౌడ్, ఓర్సు వెంకటేశ్వర్లు, శ్రీకాంత్, ప్రీతమ్, సుబ్బారావు, హరీష్‌రెడ్డి, రాజశేఖర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అపర్ణ హిల్ పార్క్‌లో..

హఫీజ్‌పేట్ : బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీకి చందానగర్ అపర్ణ హిల్ పార్క్ ఫెడరేషన్ అసోసియేషన్ మద్దతు తెలిపారు. ప్రచారంలో భాగంగా చందానగర్ డివిజన్ పరిధిలోని అపర్ణ హిల్ పార్క్‌లో నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో కాలనీవాసులు మాట్లాడారు.

కారు ప్రభంజనాన్ని ఆపలేరు..

హఫీజ్‌పేట్ : ఎన్నికలలో కారు ప్రభంజనం సృష్టిస్తుందని, బీఆర్ఎస్ విజయాన్ని ఎవరు ఆపలేరని శేరిలింగంపల్లి అభ్యర్థి గాంధీ పేర్కొన్నారు. శనివారం మాదాపూర్ డివిజన్ పరిధిలోని మాతృశ్రీ నగర్‌లో కాలనీవాసులు నిర్వహించిన కారు ప్రభంజనం, ఆత్మీయ సమావేశ కార్యక్రమానికి ఆయన హాజరయ్యారు.

PUBLIC NOTICE
Praneet PBR Pranav Ixora

The General Public are hereby cautioned that, The Hon'ble High Court vide its orders Dt.5/1/2022, in **CMAs Nos. 499 & 500 of 2021**, filed By **Venkata Praneeth Developers(Developer)** and **Patsamatla Ranga Raju,(Owner)** in **CMA Nos. 498 & 502** against the Interim orders obtained by our client **Shanmukha Prasad Yalamanchili & Another**, In **OS.No.49 Of 2020** pending on the file of XV Addl District & Sessions Judge-Cum-XV Addl Metropolitan Sessions Judge-Cum-II Additional Family Judge, Rr District, At Kukatpally, directed, both Developer & Owner, to reserve a constructed area of **30,000 Sq ft** in the proposed Development being carried out by them in the land properties more fully described hereinbelow to meet the outcome of the suit claim in **OS No.49 Of 2020**, filed by our client and also directed them not to alienate, Mortgage or create third party Interest in respect of the said reserved constructed area, but the said Persons in defiance of the said orders of the Hon'ble High Court, have been found to be alienating, dealing and entering into agreements in favour of innocent third Party Intending Purchasers suppressing the orders Of High Court and pending litigation in an attempt to make personal unlawful gains.

Hence, any such Intending Purchasers or any other person having acquired any kind of interest in the constructed area in the Project Called **Praneet PBR Pranav Ixora,** under development by said Developer are kept on Caveat trough this Public Notice that, their Agreements of Sale are subject to the orders of the Hon'ble Telangana High court referred hereinabove and outcome of the said suit claim/pending Litigation, until which time any such transactions with the said two parties, i.e., **Venkata Praneeth Developers & Patmatsla Ranga Raju,** shall be invalid and void and not binding on our clients and despite this Notice any transactions in respect of any constructed area in the Proposed Project without due compliance of the said orders of The Hon'ble High Court of Telangana referred hereinabove by the said developer and Owners, shall be at the risk and consequences of such third parties dealing with the said persons and would also be liable to any such civil and criminal proceedings including but not limited to Contempt or Breach of Injunction proceedings that, would be Initiated by our Clients in future.

SCHEDULE A PROPERTY IN SUIT

All that Immovable property bearing **Survey No. 86/B, admeasuring Acre 0.37 ½ Guntas**, and **87/B Admeasuring Acre 1-15 Guntas And 87/A Total Admeasuring Acre 2.12** ½ situated at Hydernagar Village, Balanagar Mandal, Hyderabad with the Boundaries: East: Land belongs to M.S.R.K. Raju & Others; South: Land No. 80 belongs to K.P.Reddaih Yadav & another ; West: Road; North: Land of A.Krishna Raje.

SCHEDULE B PROPERTY IN SUIT

All that Immovable property bearing Survey No. 87/A admeasuring Acre 0-9 1/4 Guntas situated at Hyder Nagar village, Bala Nagar Mandal, Hyderabad with the Boundaries; East: Neighbours Land; South: Survey No. 87/A, Part; West: Neighbours Land; North: Land Of A.Krishna Raje.

S/d.
M/s. A.Tulsii Rraj Gokul, Advocates & Associates,
7-1-50/2, Flat No. G-106, Siddhartha Apartments,
SK Road, Ameerpet, Hyderabad.

సాక్షి
మీరు వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు, శ్రద్ధాంజలి, వర్ధంతి, జయంతి,
వ్యాపార, ఉద్యోగ ప్రకటనలు, నోటీసులు, బహిరంగ ప్రకటనలు
మొదలగు అన్ని రకాల ప్రకటనలు సాక్షి దినపత్రిక కొరకు సంప్రదించండి.
9912225455
9912225462